మంగళవారం

06-08-2024

# ముందడుగు

సంపుటి: 1, సంచిక: 416 పేజీలు: 4 | ₹6


SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

EPAPER.MUNDADUGU.COM

దినపత్రిక


మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com




బీచ్ వాలీబాల్‌లో బుర్ఖా వర్సెస్ బికినీ

మిగతా 3లో



క్రేజీ ప్రాజెక్ట్‌ని క్యాచ్ చేసింది

మిగతా 4లో



భారత్- బంగ్లా సరిహద్దులో హైఅలర్ట్

మిగతా 3లో



చుట్టమల్లె చుట్టేస్తావే తుంటరి చూపు..

మిగతా 5లో



## దేశం విడిచినా షేక్ హసీనా..

- రంగంలోకి దిగిన బంగ్లాదేశ్ ఆర్మీ
- ప్రధాని ఆఫీసులోకి దూసుకెళ్లిన ఆందోళనకారులు
- రోడ్లపై రక్తపాతం సృష్టిస్తున్న జనం
- ఆందోళనల్లో 300 మందికి పైగా మృతి



ముందడుగు బంగ్లాదేశ్:
బంగ్లాదేశ్ లో రిజర్వేషన్లపై కొన్ని రోజులుగా సాగుతున్న ఆందోళనల్లో వందల మంది చనిపోయారు. నాలుగు రోజులుగా ఆందోళనలు సద్దుమణిగినట్లే కనిపించినా, సోమవారం తిరిగి మళ్లీ పెద్ద ఎత్తున హింస చెలరేగింది. ఈ ఆందోళనల్లో 300 మంది చనిపోయారు. ఇదే సమయంలో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా ఆఫీసులోకి ఆందోళనకారులు ప్రవేశించారు. దేశంలో పరిస్థితులు మరింత క్లిష్టతరంగా ఉండటంతో బంగ్లాదేశ్ ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేశారు. అనంతరం దేశం విడిచి వెళ్లింది


### అట్టుడికిపోతున్న దేశం

కొన్నాళ్లుగా జరుగుతున్న గొడవలతో దేశం అట్టుడుకిపోతోంది. ఈ క్రమంలో ఆర్మీ రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. శాంతిభద్రతలు అదుపు తప్పడంతో వెంటనే పదవి నుంచి తప్పుకోవాలని షేక్ హసీనాకు బంగ్లా సైన్యం డెడ్‌లైన్ విధించింది. సైన్యం ఇచ్చిన 45 నిముషాల డెడ్‌లైన్ లోపే ఆమె తన పదవికి రాజీనామా చేశారు. షేక్ హసీనా టార్గెట్ గా ఆందోళన కారులు మిగతా 2లో

## డబ్బు పోయిన గంటలోనే ఫిర్యాదు చేయండి

### బాధితులకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో సూచన

ముందడుగు తెలంగాణ: సైబర్ నేరగాళ్లు ఏ ఒక్క అవకాశం దొరికినా క్షణాల్లో లక్షలు, కోట్ల రూపాయలు దోచుకుంటున్నారు. సైబర్ నేరాల బారిన పడిన బాధితులకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అండగా నిలుస్తోంది. సైబర్ మోసాల్లో పోగొట్టుకున్న నగదును లీగల్ సర్వీసెస్ అథారిటీ సహకారంతో రీఫండ్ చేస్తోంది. మార్చి నుంచి జులై వరకు రూ.85.05 కోట్ల నగదును రీఫండ్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6,449 కేసుల్లో బాధితులకు ఆ మొత్తాన్ని తిరిగి అప్పగించింది. అత్యధికంగా సైబరాబాద్‌లో పరిధిలోని బాధితులకు రూ.36.8 కోట్లు ఇచ్చారు. నగదు పొగొట్టుకున్న మొదటి గంట(గోల్డెన్ అవర్)లో ఫిర్యాదు చేస్తే నేరగాళ్లకు సొమ్ము చేరకుండా ఆపగలమని సైబర్ సెక్యూరిటీ బ్యూరో తెలిపింది.




## తెలంగాణ అభివృద్ధికి ఎన్ఆర్ఐల సహకారం కావాలి


- ఎన్ఆర్ఐల కృషి వల్లనే కాంగ్రెస్ గెలుపు
- న్యూజెర్సీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి




ముందడుగు తెలంగాణ:
తెలంగాణ రాష్ట్ర సంపూర్ణ అభివృద్ధికి ఎన్ఆర్ఐల సహకారం చాలా అవసరమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో భాగంగా న్యూజెర్సీలో నిర్వహించిన ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (యూఎస్ఏ) సమావేశంలో ఆయన మాట్లాడారు. మిగతా 2లో

## తెలంగాణ రాష్ట్రంలో ఉపఎన్నికలు తప్పవు

- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయిస్తాం
- బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



ముందడుగు తెలంగాణ:
తెలంగాణలో ఉపఎన్నికలు తప్పవని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయిస్తామని హెచ్చరించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్‌రావు.. న్యాయకోవిదులతో చర్చలు జరిపారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపులపై ఢిల్లీలో భారాస న్యాయపోరాటం చేస్తుందన్నారు.

మిగతా 2లో

ముందడుగు
మంగళవారం, 06-08-2024, హైదరాబాద్

# దేశం విడిచినా షేక్ హసీనా..

(మొదటిపేజీ తరువాయి)
ప్రధాని ఆఫీసులోకి దూసుకెళ్లారు. ఆర్మీ ద్వారా సమాచారాన్ని పొందిన ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి పారిపోయారు. ఆర్మీ హెలికాప్టర్ లో షేక్ హసీనా దేశం దాటారు.

### ప్రజల ఆస్తులు ధ్వంసం

ప్రస్తుతం బంగ్లాదేశ్ దేశంలో పరిస్థితులు అల్లకల్లోలంగా ఉన్నాయి. కోట్ల మంది జనం రోడ్లపై రక్తపాతం సృష్టిస్తున్నారు. వందల మంది పోలీస్ కాల్పుల్లో.. విధ్వంసంలో చనిపోతున్నారు. ప్రజల ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. పరిస్థితులు చేయిదాటి పోవటంతో ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి.. దేశం విడిచి వెళ్లిపోయారు.

### దురదృష్టకరం

ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి వెళ్లటంపై సాలిడారిటీ గార్మెంట్స్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు నజీం అక్తర్ స్పందించారు. షేక్ హసీనా దేశాన్ని చంపేశారు.. దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారు.. దేశ జనాన్ని చంపారు అంటూ వ్యాఖ్యానించారు. ఆమె ఎప్పుడూ దేశాన్ని ప్రేమించలేదని.. అవకాశం తీసుకుని నాశనం చేశారంటూ అంతర్జాతీయ మీడియాతో వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్ చరిత్రలో ఇలా జరగటం దురదృష్టకరమని నజీం అక్తర్ అన్నారు.

# తెలంగాణ అభివృద్ధికి ఎన్ఆర్ఐల సహకారం కావాలి

(మొదటిపేజీ తరువాయి)
'తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ఎన్ఆర్ఐల కృషి చాలా ఉంది. మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని గత పాలకులు అప్పుల రాష్ట్రంగా మార్చారు. పదేళ్ల విధ్వంస తెలంగాణను అభివృద్ధి చేయాలంటే ఎన్ఆర్ఐల సహకారం అవసరం. రాష్ట్రం ఆర్థికంగా, దృఢంగా అభివృద్ధి చెందాలంటే ఉచితాలు మంచివి కావు. కానీ.. ప్రస్తుతం కొందరు పేదలు, అర్హులకు అవసరం. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ అవకాశం కల్పించాలి. చేతి వృత్తులను ప్రోత్సహించాలి. ప్రభుత్వం ఇచ్చే ఉచితాల కోసం ప్రజలు ఎదురుచూసే పరిస్థితి రాకూడదు. ప్రతి తెలంగాణ బిడ్డకు మెరుగైన విద్య, వైద్యం అవసరం. రాష్ట్రానికి ఆదాయ మార్గాలు సమకూరినప్పుడే ఏదైనా సాధ్యం. అందుకే పెట్టుబడిదారులను తెలంగాణకు ఆహ్వానిస్తున్నాం. ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలను అందిస్తాం" అని సీఎం రేవంత్ అన్నారు. అంతకుముందు భారీ కార్ల ర్యాలీకి నాయకత్వం వహించిన నరేందర్‌రెడ్డికి, తమ వ్యక్తిగత పనులు మానుకుని సభను విజయవంతం చేసిన టీమ్, వాలంటీర్లకు సీఎం ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఉపఎన్నికలు తప్పవు

(మొదటిపేజీ తరువాయి)
రాజ్యాంగ నిపుణులతో పార్టీ సీనియర్ ప్రతినిధుల బృందం సమావేశమవుతుందని, బిఆర్ఎస్ తరపున త్వరలోనే సుప్రీం కోర్టులో కేసు వేస్తామని తెలిపారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెప్తామన్నారు.

### దళిత మహిళలపై ఇంత దారుణమా?

షాద్‌నగర్‌లో దళిత మహిళపై పోలీసుల దాడిని కేటీఆర్ ఖండించారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత మహిళపై ఇంత దాష్టీకమా? అని మండిపడ్డారు. 'ఇదేనా ఇందిరమ్మ పాలన? ఇదేనా ప్రజాపాలన? దొంగతనం ఒప్పుకోవాలంటూ థర్డ్ డిగ్రీ



ప్రయోగిస్తారా?' అని ప్రశ్నించారు. రక్షించాల్సిన పోలీసుల దగ్గరే రక్షణలేని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. దాడికి పాల్పడిన పోలీసులపై వెంటనే ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసు నమోదు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత మహిళకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# డిజె సౌండ్ వల్ల కూలిన గోడ

## తొమ్మిది మంది చిన్నారులు మృతి

ముందడుగు మధ్యప్రదేశ్:
మధ్యప్రదేశ్ సాగర్ జిల్లాలోని శాహ్‌పూర్ గ్రామంలో ఓ మతపరమైన కార్యక్రమం జరిగింది. దానికి డీజే బాక్స్‌లను వినియోగించారు. అంతకు ముందు కొన్ని రోజులుగా ఆ ప్రాంతంలో భారీ వర్షాలు కురిశాయి. ఈ క్రమంలోనే పరిమితికి మించి శబ్దాన్ని పెంచడంతో శిథిలావస్థలో ఉన్న ఇంట్లో ప్రకంపనలు ఏర్పడినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో పాత గోడ కూలి దాని పక్కనే ఆడుకుంటున్న చిన్నారులపై పడిపోయింది. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మరణించిన చిన్నారులంతా 10 నుంచి 15 సంవత్సరాలలోపు వారే.



ఈ దుర్ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, రెహ్లీ ఎస్‌డీఎంలను బాధ్యతల నుంచి తొలగించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు రూ. 4 లక్షలు ప్రకటించారు. పరిమితికి మించి సౌండ్ పెంచిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర అధికారయంత్రాంగం చర్యలు చేపట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న భవనాలను తక్షణమే తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# భారీగా తగ్గిన చికెన్, గుడ్డు ధరలు

## ప్రస్తుతం కేజీ రూ.180 కి పడిపోయింది

ముందడుగు తెలంగాణ:
సోమవారం నుంచి శ్రావణమాసం ప్రారంభంకావడంతో చికెన్ ధరలు భారీగా తగ్గాయి. మొన్నటి వరకు కేజీ రూ.280 నుంచి రూ.300 వరకు ఉన్న చికెన్ ధరలు.. ప్రస్తుతం కేజీ రూ.180 కి పడిపోయింది. అయితే రాష్ట్రంలో కోళ్ల లభ్యత పెరగడంతో ధరలు తగ్గినట్లు వ్యాపారులు చెబుతున్నారు. మరోవైపు శ్రావణ మాసం కారణంగా చాలామంది మాంసానికి దూరం కావడంతో రేట్లు భారీగా తగ్గినట్లు మరికొంతమంది అంటున్నారు. ఏది ఏమైనా మాంసాహారులకు మాత్రం శుభవార్త అనే చెప్పాలి. అదే విధంగా గుడ్డు ధరలు కూడా తగ్గాయి. నిన్నటివరకు రూ.6 నుంచి 7 పలికిన గుడ్డు ధర.. ప్రస్తుతం రూ.5 పలుకుతోంది. ఈ ధరలు ఈ నెల చివరి వరకు ఇలానే ఉండనున్నాయి. ఎందుకంటే.. ఈ నెల మొత్తం శ్రావణమాసం పూర్తయ్యే వరకు చాలా మంది పూజలు ఉండడంతో బిజీగా ఉంటారు. ముఖ్యంగా మహిళలు శ్రావణ, శుక్రవారాలను పాటించడంతో నాన్ వెజ్‌కూ దూరంగా ఉంటారు. అందుకే శ్రావణ మాసం పూర్తయ్యే వరకు మాంసాహారం వండకుండా దూరంగా ఉంటారు.

# ఆరోగ్య బీమాపై ఆదాయం రూ.8,263 కోట్లు

## జీఎస్టీ రూపంలో వసూలైనట్లు కేంద్రం వెల్లడి



ముందడుగు జాతీయం:
2023-24 ఆర్థిక సంవత్సరంలో ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంలపైనే రూ.8,263 కోట్ల జీఎస్టీ రూపంలో వసూలైనట్లు కేంద్రం పార్లమెంట్‌కు తెలిపింది. ఈ మేరకు లోక్‌సభ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి సోమవారం లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలపై జీఎస్టీని తొలగించాలని ఇటీవల కేంద్రమంత్రి గడ్కరీ.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ సైతం ఇదే తరహా విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో వీటిని తొలగించాలంటూ పలు విజ్ఞప్తులు వచ్చినట్లు పంకజ్ చౌధరి వెల్లడించారు. ఈ రెండు రకాల బీమా ప్రీమియంలపై ప్రస్తుతం 18 శాతం చొప్పున జీఎస్టీ వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పేదలు, దివ్యాంగుల కోసం ఉద్దేశించిన రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన, యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్, జన ఆరోగ్య బీమా పాలసీ, నిర్మయ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ వంటి కొన్ని రకాల బీమా పాలసీ ప్రీమియంలను జీఎస్టీ నుంచి మినహాయించినట్లు చౌధరి చెప్పారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ₹8,262.94 కోట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో ₹7,638 కోట్లు, 2021-22 ఆర్థిక సంవత్సరంలో ₹5,354 కోట్లు ఆరోగ్య బీమాపై జీఎస్టీ రూపంలో వచ్చినట్లు మంత్రి చెప్పారు. జీఎస్టీ తొలగింపుపై కేంద్రం, రాష్ట్రాలతో కూడిన జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

ముందడుగు
మంగళవారం, 06-08-2024, హైదరాబాద్

## భారత్- బంగ్లా సరిహద్దులో హైఅలర్ట్

### సరిహద్దు వెంట అదనపు బలగాలు



ముందడుగు జాతీయం:
బంగ్లాదేశ్ ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోటా అంశంపై తీవ్ర ఉద్రికత్తలకు కారణమైంది. దేశాన్ని అగ్ని గుండంలా మార్చింది. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. పొరుగు దేశంలో ఉద్రికత్తల నేపథ్యంలో భారత సైన్యం అప్రమత్తమైంది. భారత్- బంగ్లా సరిహద్దులో బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ హైఅలర్ట్ ప్రకటించింది.

4, 096 కిలోమీటర్ల మేర ఉన్న భారత్- బంగ్లా సరిహద్దులో అదనపు బలగాలను వెంటనే మోహరించాలని ఆదేశించింది. కమాండర్లందరూ సరిహద్దులోనే ఉండాలని సూచించినట్లు సీనియర్ అధికారులు వెల్లడించారు. బంగ్లాదేశ్‌లో హింసాత్మక, రాజకీయ పరిణామాల దృష్ట్యా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఉద్రికత్తలు పెరగడంతో సరిహద్దులో ఉన్న బీఎస్ఎఫ్ సిబ్బందికి సెలవులను కూడా రద్దు చేశారు. ఎటువంటి పరిస్థితులు తలెత్తినా ఎదుర్కొనేందుకు బలగాలు సిద్ధంగా ఉన్నాయి. తాజా పరిస్థితులను సమీక్షించేందుకు ఇప్పటికే బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ దల్జీత్ సింగ్ ఛౌదరి కోల్‌కతా చేరుకున్నట్లు తెలుస్తోంది.

## డెత్ ఛాంబర్‌లుగా కోచింగ్ సెంటర్లు

### అధికారుల తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం



ముందడుగు జాతీయం:
దేశ రాజధాని దిల్లీలో ఓ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లోకి వరద పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన సంచలనంగా మారింది. ఈ ఘటనపై న్యాయస్థానం.. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం, దిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కోచింగ్ సెంటర్లను నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని మండిపడింది. "ఐఏఎస్ కావాలనే లక్ష్యంతో దిల్లీకి వచ్చిన విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. నగరంలోని కోచింగ్ సెంటర్లు డెత్ ఛాంబర్‌లుగా మారాయి.
వాటిని సక్రమంగా నిర్వహించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారు. ఈ ఘటన అందరి కళ్లు తెరిపించింది" అంటూ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇనిస్టిట్యూట్‌లో భద్రతా ప్రమాణాలు అందించే వరకూ ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించుకోవచ్చని సూచించింది. ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది.



## నష్టపరిహారంగా 60 లక్షలు

అనుమతి లేకుండా తన పాటల్ని ఎవరైనా వాడుకుంటే వాళ్లపై లీగల్‌గా యాక్షన్ తీసుకుంటున్నారు లెజెండ్రీ మ్యూజిక్ డైరెక్టర్ ఇళయరాజా. రీసెంట్‌గా 'మంజుమల్ బాయ్స్' నిర్మాతలకు ఆయన లీగల్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. 'గుణ' సినిమాలో తాను ట్యూన్ చేసిన 'కమ్మనీ ఈ ప్రేమలేఖనే రాసింది హృదయమే..' పాటను తన అనుమతి లేకుండా వాడుకున్నారనీ, కాపీరైట్స్ యాక్ట్ ప్రకారం ఇది నేరమని, దీనిపై రెండుకోట్ల నష్టపరిహారం చెల్లించాలని ఇళయరాజా డిమాండ్ చేశారు. లీగల్ నోటీసులు అందుకున్న 'మంజుమ్మల్ బాయ్స్' నిర్మాతలు సౌబిన్ షాహిర్, బాబు షాహిర్, షాన్ ఆంటోనీలు ఇళయరాజాను వ్యక్తిగతంగా కలిసి, చర్చలు నిర్వహించి, చివరకు 60 లక్షలకు మేటర్ సెటిల్ సెటిల్ చేసుకున్నట్టు తెలుస్తున్నది. ఇళయరాజా ఇలా ప్రవర్తించడంపై పలు విమర్శలు కూడా తలెత్తుతున్నాయి.

## బీచ్ వాలీబాల్‌లో బుర్ఖా వర్సెస్ బికినీ

### పారిస్ ఒలింపిక్స్‌లో తీవ్ర చర్చనీయాంశం

ముందడుగు డెస్క్:
పారిస్ ఒలింపిక్స్ 2024 పోటీల్లో కూడా బీచ్ వాలీబాల్ మ్యాచులు జరుగుతున్నాయి. అయితే ఈజిప్ట్ మహిళా బీచ్ వాలీబాల్ జట్టు, ఈ పోటీలకు వచ్చిన తీరు చర్చనీయాంశమైంది.. స్పెయిన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఒంటి నిండా బురఖా ధరించి, బరిలో దిగింది ఈజిప్ట్ మహిళా బీచ్ వాలీబాల్ టీమ్.. స్పానిష్ ప్లేయర్లు బికినీలో సూపర్ హాట్‌గా కనిపిస్తే.. ఈజిప్ట్ ప్లేయర్లు అరికాళ్ల నుంచి జట్టు దాకా అన్నింటినీ పరదా కింద కప్పేశారు.. లాంగ్ బ్లాక్ స్లీవ్స్ షర్ట్స్, బ్లాక్ లెంగ్త్ లెగ్గింగ్స్ వేసుకుని.. కాలేజీకి వెళ్తున్నట్టుగా వచ్చారు.




ఫ్రాన్స్ తరుపున ఆడుతున్న ఈజిప్ట్ ప్లేయర్లకు బురఖా ధరించేందుకు అనుమతి లేదు. పారిస్ ఒలింపిక్స్‌లో ఈ విషయం గురించి తీవ్రమైన చర్చ జరిగింది. 'నాకు హిజాబ్ వేసుకుని ఆడడం ఇష్టం. ఆమెకి బికినీ వేసుకుని ఆడడం ఇష్టం. ఏదైనా ఓకే.. నగ్నంగా ఉన్నా, లేదా హిజాబ్ వేసుకున్నా.. అన్ని మతాలను, అన్ని సంస్కృతులను గౌరవించాలి.. మీరు బురఖా వేసుకొని ఆడాలని నేను చెప్పను. అలాగే మీరు కూడా నన్ను బికినీలో ఆడాల్సిందేనని చెప్పకూడదు.. ఇది స్వేచ్ఛా దేశం.. ఎవరికి నచ్చిన డ్రెస్సు, వాళ్లు వేసుకోవచ్చు..' అంటూ ఈజిప్ట్ బీచ్ వాలీబాల్ ప్లేయర్ డువా ఎల్గోబసీ కామెంట్ చేసింది.

## ఎం6 ప్లస్ 5జీ మరియు బడ్స్ ఎక్స్1ని విడుదల చేసిన పోకో

ముందడుగు హైదరాబాద్:
భారతదేశంలో వినియోగదారు సాంకేతిక విభాగంలో వేగవంతమైన అభివృద్ధికి పర్యాయపదంగా ఉన్న పోకో బ్రాండ్, నేడు పోకో ఎం6 ప్లస్ 5జీని విడుదల చేసింది. ఇది తన ఎం-సిరీస్ లైనప్‌కు అదనపు జోడింపు. ఇప్పటికే విజయవంతమైన ఎం6 ప్రోను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఎం6 ప్లస్ 5జీ రింగ్ ఫ్లాష్ డిజైన్‌తో కూడిన ప్రీమియం గ్లాస్, 3X ఇన్-సెన్సర్ జూమ్‌తో కూడిన 108MP కెమెరా మరియు స్నాప్‌డ్రాగన్ 4 జెన్2 ఏఈ ప్రాసెసర్‌ను కలిగి ఉంది.

ఈ నూతన ఉత్పత్తుల విడుదల సందర్భంలో పోకో ఇండియా కంట్రీ హెడ్ హిమాన్షు టాండన్ మాట్లాడుతూ, "పోకోలో ప్రతి ఒక్కరికీ అధిక-పనితీరు, ప్రీమియం అనుభవాలను అందుబాటులో తీసుకురావడమే మా లక్ష్యం. ఎం-సిరీస్




నిలకడగా అంచనాలను సవాలు చేసింది మరియు ఎం6 ప్లస్ 5జీ ఈ సంప్రదాయాన్ని కొనసాగించనుంది. అలాగే, ఎం6 ప్లస్ 5జీ మరియు బడ్స్ X1 అత్యుత్తమ పనితీరును కోరుకునే వారి కోసం రూపొందించాము. ఈ శ్రేణి ఉత్పత్తులు మార్కెట్లో విప్లవాత్మక మార్పులను సృష్టిస్తాయి" అని ధీమా వ్యక్తం చేశారు.

ముందడుగు
మంగళవారం, 06-08-2024, హైదరాబాద్

# క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్‌కి విండ్సర్ అని నామకరణం




ముందడుగు హైదరాబాద్: జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా తమ రాబోయే మోడల్, భారతదేశపు మొదటి క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ (సియువి)కి "విండ్సర్" అని నామకరణం చేసింది. తెలివైన సియువి దిగ్గజపు నిర్మాణ కళాఖండం మరియు రాచరికపు వారసత్వం యొక్క చిహ్నం - విండ్సర్ కోట. దిగ్గజపు కోట వలే, ఎంజి విండ్సర్ సూక్ష్మమైన కళాపనితనం మరియు శ్రేష్టత మరియు రాచఠీవీల నిబద్ధతలకు ఉదాహరణగా నిలుస్తుంది.

సతీందర్ సింగ్ బజ్వా, ఛీఫ్ కమర్షియల్ ఆఫీసర్, జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా ఈ సందర్భంగా ఇలా వ్యాఖ్యానించారు, "మా రాబోయే సియువి పేరు వెల్లడించడానికి మేము ఎంతో ఉత్సాహంగా ఉన్నాము: ఎంజి విండ్సర్. ద విండ్సర్ క్యాజల్ వైభవం మరియు రాచఠీవికి ప్రపంచవ్యాప్తంగా చిహ్నంగా నిలిచింది, ఇది ఈ సియువిలోని ప్రతి వివరంలో ప్రతిఫలిస్తోంది. సియువి అమోఘమైన కళాపనితనం, ఉన్నతత్వం, మరియు విశాలమైన స్థలం కలిగి ఉంది. ఆధునిక టెక్ ఆఫరింగ్స్ మరియు భవిష్యత్తు ఏరోడైనమిక్ ఎక్స్ టీరియర్ కారు యొక్క రూపానికి మరింత జోడించబడ్డాయి.

# ముగిసిన క్రిమ్సన్ ఇంటర్-స్కూల్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్



హైదరాబాద్: క్రిమ్సన్ ఇంటర్-స్కూల్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ - సీజన్ 1, ఆగస్టు 2 నుండి 4, 2024 వరకు, సెయింట్ మైఖేల్స్ స్కూల్, అల్వాల్, హైదరాబాద్‌లో జరిగింది. తెలంగాణ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ మద్దతుతో జరిగిన ఈ ఈవెంట్‌లో నగరంలోని 17 పాఠశాలల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు - మరియు ప్రతి గేమ్ నాకౌట్ - విజేతలు రౌండ్ 1 నుండి క్వార్టర్-ఫైనల్స్, సెమీస్, ఆపై ఫైనల్స్‌కు చేరుకొన్నాయి. మూడు రోజుల పాటు మొత్తం 19 మ్యాచ్‌లు జరిగాయి. అనేక అంతర్జాతీయ టోర్నమెంట్లలో మన దేశానికి ప్రాతినిధ్యం వహించిన భారత జాతీయ బాస్కెట్‌బాల్ జట్టు మాజీ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్, సెయింట్ మైకేల్స్ పాఠశాల పూర్వ విద్యార్థి మరియు తెలంగాణ జాతీయ జట్టు మాజీ కెప్టెన్ నాథన్ అబ్రహం మరియు భారత సీనియర్ పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు మాజీ ప్రధాన కోచ్ మరియు తమిళనాడు సీనియర్ పురుషుల జట్టు మరియు యంజి యూనివర్సిటీ మహిళల జట్టు ప్రస్తుత ప్రధాన కోచ్ సి.వి. సన్నీ తదితరులు టోర్నమెంట్‌కు హాజరైన ముఖ్యమైన అతిథులలో ఉన్నారు.




# క్రేజీ ప్రాజెక్ట్‌ని క్యాచ్ చేసింది

కార్తీ బ్లాక్‌బాస్టర్ 'సర్దార్' సినిమాకు సీక్వెల్‌గా 'సర్దార్ 2' తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ చెన్నై శివార్లలో నిర్మించిన భారీసెట్స్‌లో మొదలైంది. ప్రీక్వెల్ దర్శకుడు పిఎస్ మిత్రన్ 'సర్దార్ 2'కి కూడా దర్శకత్వం వహిస్తున్నారు. మాళవిక మోహనన్ కథానాయిక. ఈ సినిమాకు సంబంధించిన మరో క్రేజీ అప్‌డేట్‌ని మేకర్స్ ప్రకటించారు. 'సర్దార్ 2'లో అషికా రంగనాథ్ మరో ఫీమేల్ లీడ్‌గా కనిపించనుంది. ఆమె పుట్టిన రోజు సందర్భంగా సోమవారం ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రాజెక్ట్‌లోకి స్వాగతం పలికారు. ఎస్.జె.సూర్య పవర్‌ఫుల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: జార్జ్ సి.విలియమ్స్, సంగీతం: యువన్‌శంకర్‌రాజా, నిర్మాత: ఎస్.లక్ష్మణ్‌కుమార్, నిర్మాణం: పిన్స్ పిక్చర్స్.

ముందడుగు
మంగళవారం,
06-08-2024,
హైదరాబాద్

# పతాక ఘట్టాల్లో పుష్ప-2

విడుదల ఆలస్యం అవుతున్నా.. 'పుష్ప 2' క్రేజ్ మాత్రం అంతకంతకూ పెరుగుతూనే ఉంది. టీజర్‌తోపాటు విడుదలైన రెండు పాటలకు అనూహ్యమైన స్పందన రావడంతో సినిమాపై అంచనాలు అమాంతం పెరిగాయి. దేవిశ్రీ సంగీతం, చంద్రబోస్ సాహిత్యం, బన్నీ స్టైల్, స్టెప్స్, రష్మిక అందచందాలు.. వీటన్నింటికీ అందరూ ఫిదా అయిపోతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో భారీ వ్యయంతో నిర్మించిన సెట్‌లో ఈ సినిమా పతాక సన్నివేశాలను దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్నారు. ఈ సీక్వెన్స్ సినిమాకే హైలైట్‌గా ఉండనుందని మేకర్స్ చెబుతున్నారు. డిసెంబర్ 6న విడుదల కానున్న ఈ చిత్రం మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై తెరకెక్కుతున్నది. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రానికి నిర్మాతలు.





# చుట్టమల్లె చుట్టేస్తావే తుంటరి చూపు..

ఎన్టీఆర్ 'దేవర' సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ని మేకర్స్ వేగవంతం చేశారు. ఇప్పటికే ఈ సినిమాలోని తొలిపాట 'ఫియర్ సాంగ్' మాస్ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటున్న విషయం తెలిసిందే. సోమవారం రెండోపాట విడుదలైంది. 'చుట్టమల్లె చుట్టేస్తావే తుంటరి చూపు.. ఊరికే ఉండదు కాసేపు.. అస్తమానం నీ లోకమే నా మైమరపు.. చేతనైతే నువ్వే నన్నాపూ..' అంటూ హీరోయిన్ పాయింట్ ఆఫ్‌వ్యూలో సాగే ఈ పాటను రామజోగయ్యశాస్త్రి రాయగా, అనిరుధ్ స్వరపరిచారు. శిల్పారావు ఆలపించారు. కథానాయకుడిపై తనకున్న ప్రేమను కథానాయిక ఆవిష్కరించేలా సాహిత్యం, చిత్రీకరణ సాగింది. ఎన్టీఆర్, జాన్వీకపూర్‌లపై మోస్ట్ రొమాంటిక్‌గా దర్శకుడు కొరటాల శివ ఈ పాటను తెరకెక్కించినట్టు తెలుస్తున్నది. రత్నవేలు ఛాయాగ్రహణం విజువల్ వండర్‌గా సాగింది. ఈ పాటలో ఎన్టీఆర్ స్టైలిష్‌గా కనిపిస్తుంటే, జాన్వీ గ్లామర్ అవతార్‌లో యూత్‌ని ఆకట్టుకునేలా ఉంది. రెండు భాగాలుగా ఈ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ 27న 'దేవర 1' విడుదల కానుంది. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె నిర్మాతలు. సమర్పణ: నందమూరి కల్యాణ్‌రామ్.